మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## రాత్రి గస్తి తిరిగిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి..

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 20 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో పోలీసులతో పాటు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాత్రిపూట 11 గం.ల నుండి తెల్లవారుజామున రెండున్నర గంటల వరకు పట్టణంలో పలు వీధులను పోలీసులతో కలిసి గస్తీ తిరిగారు. పట్టణంలో రేగుతున్న పుకార్లకు దొంగలను పట్టుకునేందుకు ఎమ్మెల్యే పదవిని పక్కన పెట్టి మీతో కలిసి గస్తీ తిరుగుతానని అన్న మాటలను ఆచరణలో పెట్టారు. పట్టణంలో గతకొన్ని రోజులుగా దొంగల బెడద ఉందని పుకార్లతో రాత్రి పగలు తేడా లేకుండా పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గత మూడు నాలుగు రోజులుగా ఇంకా తీవ్ర రూపం దాల్చడంతో రాత్రిపూట ఆయా వీధుల్లో యువకులు కట్టెలు పట్టుకుని గస్తీ తిరుగుతున్నారు. ఇంత జరుగుతున్నా కూడా పుకార్లకు ప్రజలు భయాందోళన చెందడంతో ప్రజల భయాన్ని పోగొట్టేందుకు గాను మంగళవారం రాత్రి 2 గం.ల నుండి తెల్లవారుజామున 3 గం.ల వరకు పోలీసులతో కలిసి ప్రతి వీధి వీధిన ఎమ్మెల్యే తిరుగు ఆయా వీధుల్లోని కుటుంబీకులను కలిసి మాట్లాడడం జరిగింది. ఎమ్మెల్యే స్థానికుడు, లోకల్ వ్యక్తి కావడం సర్పంచ్, జడ్పీటిసిగా పనిచేయడం ప్రజల కష్టసుఖాలను ఎరిగిన వాడైనందున ప్రజల భయాందోళనను పోగొట్టేందుకు పోలీసులతో ఎమ్మెల్యే కలిసి తిరగడం పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.





రాత్రిపూట గస్తీ తిరుగుతున్న దృశ్యం

## కో ఆపరేటివ్ సొసైటిలను బలోపితం చేయాలి..

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 20, ప్రభాతవార్త :** జిల్లాలో కో ఆపరేటివ్ సొసైటిలను బలోపితం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో కో ఆపరేటివ్ సొసైటిలను బలోపితం అంశంపై జిల్లా అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార్ సే సమృద్ధి నినాదాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి స్వయం సమృద్ధి సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సహకార సంస్థల బలోపితానికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాయన్నారు. జిల్లా కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటి ఆధ్వర్యంలో సహకార సంఘాలను బలోపితంచేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలు పాడి,మత్స్య,సహకార సంఘాలద్వారా స్వయం సమృద్ధిసాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో పాల ఉత్పత్తి పెంచడానికి మేలురకమైన బర్రెలు, ఆవుల పోషణ , పునరుత్పత్తిపై రైతులకు అవగాహన కార్యక్రమాలు, చేపట్టవలసిన పనులపై దృష్టి అమలునరిచే ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించి నివేదికలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సహకార సంఘాలను బలోపితం చేసే బహుళ ప్రయోజనాలు సాధించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ సంచిత్ గంగ్వార్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి రఘునాథ రావు, వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి సురేష్, మత్స్య శాఖ అధికారి రెహమాన్, జడ్పీసీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, డిఆర్‌డివే నరసింహులు, డిపిఓ సురేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి..

**బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి.. పియు జెఏసి ఛైర్మన్ బతినిరామ్ డిమాండ్..**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 20 ప్రభాతవార్త :** డిగ్రీ విద్యార్థి ఆంజనేయులును డిబార్‌చేయడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని పియు జెఏసి విద్యార్థులు ఆరోపించారు. మక్తల్ అయ్యప్ప డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం బీఏస్సీ (బిజడ్‌సి) చదువుతున్న ఆంజనేయులు సెమిస్టర్ ఎగ్జామ్స్ మరికల్‌లోని సరస్వతి డిగ్రీ కళాశాలలో పరీక్ష రాస్తుండగా డిబార్ అయ్యాడని, పరీక్షా కేంద్రంలోకి వెళుతుండగా ముందస్తుగా విద్యార్థులను స్క్రీనింగ్ చేయకుండా నిర్లక్ష్యం చేసిన ప్రిన్సిపాల్‌ను ఇన్విజిలేటర్లను వదిలి విద్యార్థికి పరీక్షకు సంబంధం లేని స్లిప్ పక్కన ఉందనే నెపంతో విద్యార్థి ఆంజనేయులును ఫ్లయింగ్ స్క్వాడ్ డిబార్ చేశాడని అక్కడ ఉండే చీఫ్ సూపరింటెండెంట్ విద్యార్థికి భరోసా ఇవ్వకుండా తక్షణమే బయటకు వెళ్లాలని చెప్పడం ద్వారా సంవత్సరాన్ని కోల్పోతానేమోనని ఆంజనేయులు మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ సంఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకుని బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ॥ ఎల్‌బి లక్ష్మీకాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ ప్రొ॥ గిరిజ మంగతాయారుకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు పవన్‌రెడ్డి, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు మారుతి, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ మాదిగ, ఎస్ఎస్‌యు పియు యూనివర్సిటీ అధ్యక్షుడు సురెందర్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి దేవరాజు, పియు నాయకులు మీసాల గణేష్ మాదిగ, సాంబ, పిడిఎస్‌యు పియు అధ్యక్షుడు జగదీష్, జెఏసి నాయకుడు భీముడు పాల్గొన్నారు.



విసి లక్ష్మీకాంత్ రాథోడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న పియూ జెఏసి సభ్యులు

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి..

**కేటిదొడ్డి మండల కేంద్రంలో, నందిన్నెజెడ్పి హైస్కూల్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పిచైర్ పర్సన్ కాంగ్రెస్ గద్వాల అసెంబ్లీ ఇంచార్జీ సరితమ్మ**

**గద్వాల డిసెంబర్ 20 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల పరిషత్ పాఠశాల నందిన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇంచార్జ్ సరితమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి పాఠశాలలోని సమస్యలను ఉపాధ్యాయులు ఏవిధంగా బోధన చేస్తున్నారని సరితమ్మ అడి గి తెలుసుకున్నారు. ప్రధానంగా టీచర్ల కొరత, అదనపు గదులసమస్య, నాణ్యమైన భోజనం అందడం లేదని జెడ్పిచైర్ – మిగతా4లో..



భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

# కొత్త రేషన్‌కార్డులకు మోక్షం..!

- గత ప్రభుత్వ హయాంలో అందనిద్రాక్షే..!
- పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం
- మార్పులు, చేర్పులకూ అవకాశం
- సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్ణయం
- ఈనెల 28నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం
- హర్షం వ్యక్తం చేస్తున్న పేదలు




**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** సర్కారు నిర్ణయంతో పేదల మోములో సంతోషం వెల్లివిరియనున్నది. తెల్లరేషన్ కార్డుల కార్డుల ప్రక్రియలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఈమేరకు కొత్త రేషన్ కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడంతో పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 28 నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రకటించింది. దీంతోపాటు పింఛన్లను దరఖాస్తులకు అవకాశం కల్పించడంతో నిరుపేదల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. గత పదేండ్లుగా కార్డుల కోసం నిరీక్షిస్తున్న వారికి సదావకాశం దక్కింది.

**28నుంచి దరఖాస్తులు..**

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు ప్రారంభించనున్నట్లు సర్కారు ప్రకటించింది. ఈనెల 28నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రక్రియ ప్రారంభంకానున్నది. అయితే కొత్త కార్డులతోపాటు పాత కార్డులో మార్పులు, చేర్పులకు అవకాశం సర్కారు కల్పించనున్నది. ప్రతి గ్రామంలోనే ఎక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే అవకాశం ఏర్పడనున్నది. ఈమేరకు అధికారం యంత్రాంగం గ్రామ సభలు నిర్వహించాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. గ్రామ సభలోనే అందరి సమక్షంలోనే లబ్ధిదారులకు ఎంపిక ప్రక్రియ , దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనున్నారు. పాత వాటిలో తప్పుల సవరణకు అవకాశం దక్కనున్నది. ఇదిలా ఉండగా గత ఎదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవకాశం కల్పించకపోవడంతో పేదలు నిరాశలో ఉన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తులకు అవకాశం కల్పించక పోవడం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చాలా రకాల ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డుతో ముడిపడడంతో పేదలకు కొన్ని పథకాలకు నోచుకోలేక పోయారు. రేషన్‌తో సహా ఇతరత్రా ప్రభుత్వ పథకాలకు నిరుపేదల దరికి చేరలేదు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో పాటు ఇచ్చిన మాట ప్రకారమే దరఖాస్తులకు అవకాశం కల్పించడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పింఛన్ల కోసం..**

కొత్త రేషన్ కార్డులతోపాటు పింఛన్లకు అవకాశం కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొన్నది. ఈ క్రమంలో ఇదే నెలలో 28నుంచి గ్రామ సభలో దరఖాస్తులు సమర్పించాలని ప్రకటించింది. వీటితోపాటు హౌసింగ్ విధానంపై అధికారులు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అయితే పింఛన్, రేషన్ కార్డుల కోసం విధివిధానాలు రూపొందించనున్నారు.

ఈమేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించి అక్కడే కార్డులు, ఇండ్ల మంజూరు, పింఛన్ల మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ స్థాయిలో రేషన్ పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్కారు నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

# చెంచు పెంటల ప్రజల మెరుగైన ఆర్థిక వనరుల పెంపు..!

- పర్యాటక రంగంగా అభివృద్ధి...
- చెంచులకు మెరుగైన జీవనోపాధులకు ప్రణాళికలు...
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ చెంచుల జీవనోపాధి మెరుగైన వసతుల కల్పనకు ప్రణాళికలు పంపండి...
- భారత ప్రభుత్వ గిరిజన సంక్షేమ అభివృద్ధి మంత్రిత్వ శాఖ డైరెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** చెంచుల జీవనోపాదులు మెరుగుపరిచేందుకు దేశ వ్యాప్తంగా దాదాపుగా 24వేల కోట్ల బడ్జెట్‌తో పీఎమ్ జన్మాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం ద్వారా లబ్ధి చేకూరించేలా చెంచుల జీవన స్థితిగతుల పూర్తి స్థాయి వివరాలను సమర్పించాలని భారత ప్రభుత్వ గిరిజన సంక్షేమ అభివృద్ధి మంత్రిత్వ శాఖ డైరెక్టర్, రాష్ట్రాల అధికారుల జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం శాస్త్రీ భవన్ న్యూ ఢిల్లీ నుంచి తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్, అదిలాబాద్, ఖమ్మం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ గిరిజన చెంచు వీరిలో ప్రజలు అధిక శాతం అటవీ ప్రాంతాల్లో నివసిస్తుంటారని, అందుకే దాదాపు రూ.24వేల కోట్ల బడ్జెట్‌తో పీవిటీజీల కుటుంబాలు, ఆవాసాలను రహదారులు, టెలి కమ్యూనికేషన్లు, విద్యుత్, సురక్షిత గృహాలు వంటి ప్రాథమిక సౌకర్యాలతో అనుసంధానించే ప్రణాళిక రూపొందించి భారత ప్రభుత్వానికి అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చెంచు ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం పోషణల మెరుగైన లభ్యత సహా సుస్థిర జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. వీటితో పాటు కేంద్ర ప్రభుత్వంలోని 9 మంత్రిత్వ శాఖల పరిధిలో గల 11 ప్రస్తుత కార్యక్రమాల సమన్వయంతో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందన్నారు. అందులో పీఎంజీఎస్‌వై, పీఎంజీఎవై జల్ జీవన్ మిషన్ తదితరాలన్నిటిని మారుమూల ఆవాసాలు వర్తింపజేసేలా కొన్ని పథకాలను అమలు చేసేలా ప్రణాళికలను రూపొందించి అందజేయాలని కోరారు. దీంతో పాటు పీఎంజెఎవై చెంచు ప్రజల ఆరోగ్య రక్తహీనత వ్యాధి నిర్మూలన, క్షయ నిర్మూలన, 100శాతం రోగ నిరోధక టీకాలు, పీఎం సురక్షిత మాతృత్వ యోజన, పీఎం మాతృ వందన యోజన, పీఎం పోషణ్, పీఎం జన్‌ధన్ యోజన తదితరాలన్ని సంతృప్త స్థాయిలో అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. వీటికి సంబంధించిన జిల్లాల కలెక్టర్లు ఆయా చెంచు పెంటల్లో నివసించే చెంచు గృహాల సమగ్ర సమాచారా వివరాలను వెంటనే సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్ ఐటీడీఏ పరిధిలోని నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, వికారాబాద్ జిల్లాల పరిధిలోని 26 మండలాలు, 150 గ్రామ పంచాయతీలు, 4259 హేబిటేషన్స్ 14371 మంది చెంచు ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని, అందులో పురుషులు 7112 మంది మహిళలు 7259 మంది ఉన్నారని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 8 మండలాల పరిధిలో 88 గ్రామాలు, 69 గ్రామ పంచాయతీల పరిధిలో 8784 మంది చెంచు ప్రజలు ఉన్నారని, అందులో 4341 పురుషులు, 4443 మంది మహిళ చెంచులు ఉన్నారని తెలిపారు. చెంచు ప్రజల సుస్థిర జీవనోపాధుల కల్పనకు సమగ్ర సమాచార వివరాలను సేకరించడం పూర్తైదని తెలిపారు. అదే విధంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో 20 చెంచు గుడాలు టైగర్ రిజర్వ్ జోన్ పరిధిలో ఉన్నాయని, విద్యుత్ ఏర్పాటుకు అవకాశం లేని కారణంగా సోలార్ ద్వారా విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెంచు గృహాల నిర్మాణాలతో పాటు మంచినీటి వసతి కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 25నాటికి సంపూర్ణ నివేదికల ప్రణాళికలు పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టిన జడ్ చోంగ్ తూ, మిషన్ భగీరథ ముఖ్య కార్యదర్శి స్మిత సబర్వాల్, నాగర్‌కర్నూల్ నుంచి అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్‌రెడ్డి, జీసీసీ మేనేజర్ సంతోష్, డీఈఓ గోవిందరాజులు, జెడ్పీ సీఈఓ ఊష, డీఆర్డీఎ నర్సింగ్‌రావు, మన్ననూర్ ఐటీడీఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్, డీపీఎం లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో భారత ప్రభుత్వ గిరిజన సంక్షేమ అభివృద్ధి మంత్రిత్వ శాఖ డైరెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# ప్రాధాన్యత రంగాలపై దృష్టి సారించాలి: కలెక్టర్ జి.రవినాయక్

### 2023,24 రుణ ప్రణాళిక అమలు.. ఐడిఓసిలో బ్యాంకర్ల సమావేశం..

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 20 ప్రభాతవార్త :** ప్రాధాన్యత రంగానికి ఎక్కువ రుణాలు అందించడంపై బ్యాంకర్లు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు వడ్డీ వ్యాపారులు ఇతరుల దగ్గర రుణాలు తీసుకుని మోసపోకుండా బ్యాంకులు ఆర్థిక అవగాహన శిబిరాలను నిర్వహించాలని, అన్ని బ్యాంకు బ్రాంచీలు జిల్లాలోని అన్ని గ్రామాలలో గ్రామానికి ఒక శిబిరం చొప్పున నిర్వహించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో సైతం మెగా ఆర్థిక అక్షరాస్యత శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. 2023,24 సంవత్సర వార్షిక రుణ ప్రణాళిక అమలులో భాగంగా గత సెప్టెంబర్ చివరి నాటికి సాధించిన లక్ష్యాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలకు రుణాలు ఇవ్వడంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాల్సిందిగా కోరారు. రైతుల పంట రుణాలను సమీక్షిస్తూ రుణమాఫీ పొందిన రైతుల వివరాలు రుణమాఫీ పొందిన మొత్తం వివరాలను సమర్పించాలని కోరారు. కాగా 2023,24 వార్షిక రుణ ప్రణాళికలో వ్యవసాయ పం ట రుణాల కింద 3162.45 కోట్ల రూపాయల రుణాల లక్ష్యానికి గాను, 1453.82 కోట్ల రూపాయల రుణాలు ఇవ్వడం జరిగిందని, వ్యవసాయ కాలపరిమితి రుణాల కింద 601.64 కోట్ల రూపాయలకు గాను 638.17 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చి 106.7శాతం లక్ష్యాలను సాధించడం జరిగిందని ఎల్డిఎం సమావేశానికి వివరించారు. మొత్తం వ్యవసాయ రంగానికి 4333.58 కోట్ల రూపాయల రుణాలు ఇవ్వాలని గత వార్షిక రుణ ప్రణాళికలో లక్ష్యంగా నిర్ణయించగా, సెప్టెంబర్ వరకు 2224.86 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చి 51.34 శాతం లక్ష్యాలను సాధించారని తెలిపారు. ప్రాధాన్యతా రంగంలో 5143.27 కోట్లకు గాను 2775.29 కోట్ల రూపాయలు ఇచ్చామని, ప్రాధాన్యత రంగం కింద 344 కోట్లకు గాను 928కోట్లు ఇచ్చి అధికంగా 269 శాతాన్ని సాధించామని, 2023,24 వార్షిక రుణ ప్రణాళికలో మొత్తం 5488,24 వార్షిక రుణ ప్రణాళికలో మొత్తం 5488.25 కోట్ల రూపాయలకు గాను 3703.7 కోట్ల రూపాయలు ఇచ్చి 67.48 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత రంగం కింద తక్కిన రుణాల పంపిణీపై బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కింద (ఆర్‌షెటీ) గత ఐదు సంవత్సరాలలో ఇచ్చిన రుణాలు, రుణాలు పొందిన తర్వాత వారి జీవన విధానంలో వచ్చిన మార్పులపై డేటా సమర్పించాలని ఆదేశించారు. కాగా ఆర్‌షెటీ ద్వారా ఈ సంవత్సరం 422 మందికి శిక్షణ ఇవ్వగా,75 మంది బ్యాంకు అనుసంధానంతో రుణాలు తీసుకున్నారని బ్యాంకు అధికారులు తెలపగా, తక్కినవారు రుణాలు తీసుకోకపోవడానికి గల కారణాలను అన్వేషించి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మెప్మా ద్వారా గుర్తించిన వీధివ్యాపారులు అందరికి రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా మున్సిపాలిటీల పరిధిలో 15905 మంది వీధి వ్యాపారులకు రుణాలు ఇవ్వాలని గుర్తించగా 8000ల మందికి రుణాలు ఇచ్చారని, ఇంకా తక్కిన 7 వేల మందికి రుణాలు ఇవ్వాలని, రెండవ విడత గుర్తించిన 9826లో కేవలం 1028 మందికి రుణాలు ఇచ్చారని ఇందుకు గల కారణాలను సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పీఎంఈజిపి, ఎస్సీ, ఎస్టీ స్వయం సహాయక బృందాలను బ్యాంకు లింకేజీలపై జిల్లా కలెక్టర్ బ్యాంకుల వారిగా సమీక్షించారు. బ్యాంకుల ద్వారా వివిధ సెక్టార్ల కింద రుణాలు పొంది తిరిగి చెల్లించని వారిపై దృష్టి సారించి రుణాలు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ 2024,24 సంవత్సరాలకు సంబంధించి రూపొందించిన వనరుల ఆధారిత రుణ ప్రణాళికను విడుదల చేశారు. కాగా 2024,25 వనరుల ఆధారిత రుణ ప్రణాళికలో ప్రాధాన్యత రంగం కింద 6 లక్షల 20 వేల 350 కోట్ల రూపాయల రుణాల లక్ష్యంతో ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఇందులో వ్యవసాయ పంట రుణాలు, పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్, వ్యవసాయ కాల పరిమిత రుణాలు, వ్యవసాయ మౌలిక సదుపాయాలు, విద్య, గృహ రుణాలు వంటివి ఉన్నాయి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, నాబార్డు డిడిఎం షణ్ముఖశర్మ, ఆర్బీఐ ఎల్బీఓ దేవజిత్ బారువా, లీడ్ బ్యాంకు మేనేజర్ కాల్వ భాస్కర్ మాట్లాడారు. సమావేశానికి సంబంధిత జిల్లా శాఖల అధికారులు, బ్యాంకుల నియంత్రణ అధికారులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్



పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్, బ్యాంకు అధికారులు

## భూత్పూర్‌లో పురాతన బీరప్పగుడి నేలమట్టం..!!

- గుళ్లను కూలుస్తు ప్లాట్లు చేస్తున్న రియలస్టర్లు..
- ఛోద్యం చూస్తున్న పోలీస్,రెవెన్యూ అధికారులు..
- జిల్లా కలెక్టర్‌కు కురుమ,యాదవ సంఘ సభ్యుల ఫిర్యాదు..

**భూత్పూర్,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** భూకబ్జాకోరులు, రియల్టర్లు గుడిల్ని తమ కబంద హస్తాల్లోకి తీసుకుని గుడిల్ని మాయం చేస్తు మింగేస్నారు.వారి ధనదాహానికి గుడులు కూడా సరిపోవడం లేదు.రహదారుల పక్కన ముఖ్యంగా జాతీయ రహదారికానుకుని ఉంటే ఇంకా చెప్పనవసరం లేదు.రహదారులకానుకుని ఏళ్ల చరిత్ర ఉన్న గుళ్లను గుట్టుచప్పుడు కాకుండా పోక్లేన్లు,బుల్డోజర్లతో రాత్రికి రాత్రే నేలమట్టం చేస్తూ చదును చేసి ప్లాట్లుగా మార్చి కోట్లు గడిస్తున్నారు.ఇంత జరుగుతున్నా కాసులకు కక్కుర్తి పడుతూ కొందరధికారులు తమకేమి పట్టనట్లుగా ఉంటూ నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తూ ఛోద్యం చూస్తున్నారన్న విమర్శలు స్థానికుల నుంచి బాహటంగా వినవస్తున్నాయి.అసలు విషయాని కొస్తే భూత్పూర్‌కు సమీపంలో మనిరంగస్వామి గుడికి చేరువలో జాతీయ రహదారి-44పై ఉన్న సర్వే నెంబర్లు 131,,132లలో దాదాపుగా వందల సంవత్సరాల నుంచి కురుమ,యాదవుల ఆరాధ్యదైవంగా భావించే బీరప్ప చిన్నగుడి ఉంది.ఈ సామాజిక వర్గానికి చెందిన కురుమ, యాదవులు పెళ్లిళ్లు,పండుగలు,సంబరాలలో బీరప్పగుడికి వచ్చి సాంప్రదాయంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ ఆరాధ్యదైవాన్ని కొలిచేవారు.ముఖ్యంగా పోతుల మడుగు,గోపన్నపల్లి,అమిస్తాపూర్‌లలో కురుమ,యాదవులు మెండుగా ఉన్నారు.వీరు ప్రత్యేక సందర్భాలలోను,పండుగలు,పెళ్ళిళ్లప్పుడు డోలు,డప్పులు, మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చి తమ ఇష్టదైవాన్ని కొలిచేవారు. ఇట్టి సర్వేనెంబర్లలో కొలువుదీరిన బీరప్పగుడి కోసం ఈ వర్గాల వారు పట్టెదారుల సమ్మతితో వందేళ్లక్రితం బీరప్పగుడిని నిర్మించినట్లు కులపెద్దలు చెబుతున్నారు. నిత్యం పూజలందుకుంటున్న ఈ బీరప్పగుడిని రియల్టర్లు నాల్నెళ్ల క్రితం రాత్రికి రాత్రే కూల్చి నేలమట్టం చేసి పెద్ద పెద్ద బండరాళ్లను సైతం పగులగొటి నేలమట్టం చేశారు.మరుసటి రోజు నేలమట్టమైన బీరప్పగుడిని చూసిన కురుమ,యాదవులు ఏకమై ప్రతిఘటించగా రియలర్టర్ వారు కోరుకున్న చోట కొత్త గుడి నిర్మించి ఇస్తామని అప్పట్లో తాత్కాలిక హామి ఇచ్చినట్లు కురుమ,యాదవ సంఘం సభ్యులు తెలిపారు.ఇచ్చిన హామిని తుంగలో తొక్కి సదరు రియల్టర్ గుడి స్థానంలో చదును చేసి ప్లాట్లు నిర్మించే పనిలో నిండా నిమగ్నమయ్యారు.వందేళ్ల చరిత్ర కల్గిన బీరప్పగుడి ఆనవాలు లేకుండా నేలమట్టం చేసి గుట్టుచప్పుడు కాకండా తమ పనికానిస్తున్నారని పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయమై పలుమార్లు దగ్గరలోని పీఎస్‌లో ఎస్సై,సిఐలకు,తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినప్పటికి ఫలితం లేకపోయిందని కురుమ,యాదవ సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ విషయంలో నోరు మెదపడంలేదని కురుమ,యాదవ,గొర్రెల కాపరుల సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు.బీరప్పగుడిని ధనాపేక్షతో నేలమట్టం చేసిన రియల్టర్ నిమ్మకు నీరెత్తన చందంగా వ్యవహరిస్తూ గుడి స్థలంలో ప్లాట్లు చేసి విక్రయించి కోట్లు ఘడించేందుకు ప్రయత్నిస్తున్నారని సభ్యులు పేర్కొంటున్నారు.ఈ విషయమై సభ్యులు సోమవారం ప్రజా ఫిర్యాదుల దినం సందర్భంగా సంఘం సభ్యులు నూతన కలెక్టరేట్‌కు చేరుకుని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కురుమ,యాదవ,గొర్రెల కాపరుల సంఘం సభ్యులు

## ఫంక్షన్ వర్టికల్ పకడ్బందీగా అమలు చేయాలి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 20, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ రక్షితా కె మూర్తి ఆదేశానుసారంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్టేషన్ రైటర్ వర్టికల్ ఇంచార్జి ఎస్ఐ సంతోష్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల స్టేషన్ రైటర్లతో వర్టికల్ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ రైటర్లు వృత్తిపై విధేయత క్రమ శిక్షణ, నిబద్ధత కలిగి ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో



పోలీస్ వ్యవస్థ సమర్థవంతంగా పని చేయడంలో కీలకపాత్ర వహించాలని, పోలీస్ స్టేషన్‌లో 5 ఎస్ వి విధానం అమలులో స్టేషన్స్ రైటర్స్ ముఖ్య పాత్ర పోషించాలని, ఉన్నతాధికారుల సూచనల మేరకు సిబ్బందిని సమన్వయం చేస్తూ విధులను కేటాయించాలని, కేసుల దర్యాప్తు సరైన రీతిలో జరుగటలో సహకరించాలన్నారు. రికార్డ్సు, ఫైల్స్, సర్క్యులర్ నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎస్‌హెచ్‌వోల ఆదేశాల మేరకు అవసరమైన సమాచారాలు, నివేదికలు సకాలంలో సంబంధిత అధికారులతకు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్ స్టేషన్ల రైటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి.చంద్రశేఖర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా డి.చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ఏఓగా పని చేసిన శ్రీనివాసులును అచ్చంపేట ఆర్డీఓ కార్యాలయ ఏఓగా బదిలీ చేస్తూ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో ఈ సెక్షన్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్‌కు కలెక్టరేట్ ఏఓగా అదనపు బాధ్యతలను అప్పగించారు. అదే విధంగా పదర తహసీల్దార్‌గా పనిచేస్తున్న తబితారాణిని ఉప్పునుంతల తహసీల్దార్‌గా, అచ్చంపేట తహసీల్దార్‌గా పనిచేస్తున్న శైలేంద్రకుమార్‌ను పదర తహసీల్దార్‌గా, పెంట్లవెల్లి తహసీల్దార్‌గా పనిచేస్తున్న జమీల్‌ను కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయ ఏఓగా, కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయ ఏఓగా పనిచేస్తున్న డీటీ హిమబిందును పెంట్లవెల్లి తహసీల్దార్‌గా అదనపు భాద్యతలు అప్పగిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఉత్తర్వులను జారీ చేశారు.



## అభ్యసన ప్రక్రియ పట్ల శ్రద్ధ వహించండి..!!

**-ఉపాధ్యాయులకు క్లస్టర్ నోడల్ అధికారిణి సంగీత సూచన..**

**భూత్పూర్,డిసెంబర్ 20.ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు విద్యార్థులకు భాష పట్ల అవగాహన కల్పిస్తూ,అభ్యసన ప్రక్రియపై శ్రద్ధ వహించి చదవడం,రాయడం చక్కగా నేర్వాలని భూత్పూర్ క్లస్టర్ నోడల్ అధికారిణి సంగీత ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం భూత్పూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఒకటి నుంచి ఐదు తరగతుల పాఠ్య బోధనాంశాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలిచ్చారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు నోడల్ అధికారిణి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య,రవిచంచల,ఉపాధ్యాయురాళ్లు పద్మావతి,పద్మమ్మ,సాయింమాదేవి తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నాయకులు అవగాహనా లేని మాటలు..

**మున్సిపాలు చైర్మన్ గట్టు యాదవ్**

**వనపర్తి టౌన్,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** కాంగ్రెస్ నాయకులు ఇలాంటి అవగహన లేకుండా మాట్లాడుతున్నారని వాస్తవాలను తెలుసుకుని మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాస గృహంలో ఏ పార్టు చేసినా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ నాయకులు మంగళవారం నా పైన చేసిన ఆరోపణలు భాగంగా 1131 సర్వే నం లో.ఎం ఏ ఖాయం 7 ఫ్లాట్ గాను 14 లక్షలు నష్టం చేసినట్లు ఆరోపించారు,అతను టిఎస్ బి పాస్ ద్వారా అనుమతి తీస్కోవటం జరిగింది.గతంలో ఉండే 312/80 అనే డీటీసీ లాఔట్ పాత్తరాలు జాత చేసి వారు అనుమతి పొందంటం జరిగిందని,అందులో మున్సిపాలు చైర్మన్ ఎలాంటి సబందం లేదు అన్నారు.విజయ్ అయిలు 30 సంవత్సరాలు లీజు తీస్కోనారు అనీ ఆరోపణ బాగాంగా ఆ యొక్క విజయ్ అయిల్ నా కుటుంబ సభ్యులు లో ఒక్కరూ అయినా టిఎస్ ఆయల్ అనే కంపెనీ ద్వారా మారుతీ ఏంటర్ప్రైస్ రిటైలర్ గా నడుపుతున్నారన్నారు.లీజూకు తీసుకున్న ఆయిల్ ను ప్రతి 3 సంవత్సరాలు ఒక్కసారి రెన్వాల్ పద్ధతిలో నడుపోతున్నారు అందులో నాకు అలాంటి ప్రమేయం లేదు అని ఆయన వివరించారు.



## మరణించినా కుటుంబానికి ఆర్థిక సాయం..

**వనపర్తి టౌన్,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణం లో 20వ వార్డుకు చెందిన నక్క లక్ష్మి అనారోగ్యం బాగు లేక మరణించడం జరిగింది మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మృతి చెందిన కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్ వనప్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ వనపర్తి పట్టణ ఓ బి సి అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వెంకటేష్ ఆర్ బి రవి సాగర్ ఈశ్వర్ గౌడ్ శశాంత్ రాజేష్ అందరు కలిసి మృతి చెందిన నక్క లక్ష్మి మృతదేహానికి పూల మాలలు వేసి నీ వాళ్ళ అర్పించి వారి కుటుంబానికి ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.



## మన్యంకొండలో కొనసాగుతున్న ధనుర్మాసం పూజలు..

**ప్రతిరోజు తెల్లవారుజామున తిరుప్పావై పాశురపఠనం**

**దేవరకద్ర,డిసెంబరు 20 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధనుర్మాసం పూజలు కొనసాగుతున్నాయి. ప్రతి ఏడాది దేవస్థానంలో సాంప్రదాయరీతిలో నెల రోజుల పాటు ధనుర్మాసం పూజలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో ధనుర్మాసం పూజలు ఈ నెల 17న ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా తెల్లవారుజామున పురోహితులు స్వామి వారికి ప్రత్యేక విశేష అభిషేకాలు,అర్చనలు నిర్వస్తున్నారు.అలాగే గోదాదేవి అలపించిన తమిళంలోనున్న తిరుప్పావై పాశురాలను పఠిస్తున్నారు.నిత్య అర్చనలు నిర్వహిస్తున్నారు.వచ్చే ఏడాది జనవరి 15 వరకు ఈ పూజలను నిర్వహిస్తారు.ఈ సందర్భంగా స్వామి వారిని వివిధ ఆభరణాలు,పూలతో శోభాయమానంగా అలంకరించారు.దీంతో స్వామి వారు అలంకరణలో భక్త కోటికి దర్శనిస్తున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మాయ్య, పాలక మండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.మన్యంకొండ దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా భక్తుల దర్శనాల వేళల్లో మార్పులు చేశారు.స్వామి వారి ఆరగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆ మార్పులు చేశారు.దేవస్థానంలో ఈమాసంలో ప్రతిరోజు ఉదయం 5.30నుండి రాత్రి7.30వరకు స్వామివారి దర్శనం ఉంటుందని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజులు తెలిపారు.కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి దేవస్థానానికి సహకరించాలను వారు కోరారు.



# ఇలవేల్పుదైవం.. చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి..!

**- 24 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం - 26న రాత్రి రథోత్సవం - దేవస్థానానికి 400 ఏళ్ళ చరిత్ర**













**దేవరకద్ర,డిసెంబరు 20 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామిని భక్తులు తమ ఇలవేల్పుదైవంగా కొలుస్తారు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా కొలుస్తారు.అంతటి విశిష్టత గల స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుండి 28వ తేదివరకు జరుగనున్నాయి.ఉత్సవాలలోని ప్రధాన ఘట్టమైన స్వామి వారి రథోత్సవాన్ని ఈ నెల 26న నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది స్వామి వారి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం వ్యవస్థాపక వంశీయులు,సంబంధిత అధికారులు, గ్రామస్థులు,నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాలకు జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు స్వామిదర్శనానికి చిన్నరాజమూర్‌కు అధిక సంఖ్యలో తరలివస్తారు.

**దేవస్థానానికి 400 ఏళ్ళ చరిత్ర..**

దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానానికి కొన్ని వందల ఏళ్ళ చరిత్ర ఉన్నట్లు శాసనాల ద్వార తెలుస్తుంది. దాదాపు 400 ఏళ్ళ క్రితం వడ్డెపల్లి మండలం రాజోళి గ్రామశివారులో తుంగభద్ర నదీతీరంలో వ్యాసరాయులచే ఆంజనేయస్వామి ప్రతిష్టబడినట్లు శాసనం తెలుపుతుంది. కాలక్రమంలో భాగంగా విగ్రహం భూస్థాపితం కావడంతో కొన్ని సంవత్సరాల క్రితం ఒక రైతు తన పొలాన్ని దున్నుతుండగా నాగలికి కొన్ని విగ్రహాలు తగిలాయి. అదే రోజు రాత్రి ఆ రైతుకు కలలో ఆంజనేయస్వామి కలిపించి ఎండ్లబండిపై తన విగ్రహాన్ని ఉంచి ఉత్తరదిశగా ప్రయాణించు..ఎక్కడ బండి విరుసు విరుగుతుందో అక్కడ ఆ ప్రదేశంలో తన వి గ్రహాన్ని ప్రతిష్టించమని చెప్పి అదృశ్యమయ్యాడు. అట్టి స్వప్న వృత్తాంతం ప్రకారం ఆ రైతు యధావిధిగా ఎడ్లబండిపై తీసుకొని వస్తుండగా ఇప్పటి చిన్నరాజమూర్ గ్రామశివారులో కోయిల్‌సాగర్ వాగు పక్కన బండి విరుసు విరిగింది. అయితే అదే స్థలంలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని శాస్త్రోక్త ప్రకారం యజ్ఞంలు, హోమాలు చేసి ప్రధాన అర్చకుల పూర్వికులచే జీర్ణోద్ధారణ చేయడం జరిగింది.అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ రైతు వంశ కుటుంబీకులు వచ్చి ఆంజనేయస్వామిని దర్శించుకొని వెళ్తారు.ఎందరో భక్తులు ఆంజనేయస్వామిని తమ ఇప్పటికి తమ ఆరాధ్యదైవంగా కొలుస్తారు. ఆలయ సన్నిధిలో కేశఖండనం,ఉపనయనాలు,వివాహాలు,వ్రతములు ,అభిషేకాలు చేసుకొంటారు. అంతేగాకుండా స్వామి దర్శనానికి ఇతర రాష్ట్రాల నుండి కూడ భక్తులు వస్తుంటారు. దాతలు,ప్రభుత్వాల తోడ్పాటుతో పాటు భక్తుల సహకారంతో దేవస్థానం దినదినాభివృద్ధి చెందుతూ వస్తుంది.

**కోరిన కోరికలు తీర్చే చింతచెట్టు..**

దేవస్థానంలో కోరిన కోరికలు తీర్చే చింతచెట్టు కొలువుదీరి ఉంది.ఈచెట్టుకు దేవస్థానానికిఎన్ని ఏళ్ళ చరిత్ర ఉందో ఆ చింతచెట్టుకు కూడ అంతే ఏళ్ళ చరిత్ర ఉంది. దేవస్థానంలో గర్భగుడి పక్కనే ఈ చెట్టు ఉంది.చాలా మంది ఈచెట్టుకు కోరిన కోరికలు తీర్చేచింత చెట్టుగా పిలుస్తారు. అందుకే చాలా మంది ఈ చెట్టుకు ముడుపులు కడుతుం టారు.

**ఉత్సవ విశేషోత్సవాలు...**

చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుండి ప్రారంభం కానున్నాయి. దీనికిగాను నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఇట్టి ఉత్సవాల మొదటిరోజు ధ్వజారోహణం,పవమాన హోమం, పంచామృతాభిషేకం, అలంకరణ,హనుమద్వ్రతం,హంసవాహనసేవ,ప్రముఖ సంగీత విద్వాంసులు గద్వాల చంద్రశేఖర్ రావు చేత సంగీత కచేరి,సాయంత్రం 7లకు శ్రీనివాసకళ్యాణం తదితర కార్యక్రమాలు జరుగనున్నాయి.అలాగే 25న పంచామృతాభిషేకం, అలంకరణ,అశ్వవాహనసేవ,ప్రభోత్సవం,26న మహాఅలంకరణ,గజవాహనసేవ,రథోత్సవం,బాణాసంచా,27న అవభృదస్నానం,పల్లకిసేవ 28న పంచామృతాభిషేకం,పల్లకిసేవ కార్యక్రమాలు జరుగనున్నాయి. కావున ఈ ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం చైర్మెన్ సునిల్‌కుమార్‌చారి,వ్యవస్థాపక వంశీయులు గోపాలచారి,భీమాచారి,రాఘవేంద్రాచారి, హనుమేశచారి,పరిమళాచారి,మేనేజర్ ప్రసాద్ కోరారు. పవిత్రతను దృష్టిలో పెట్టుకొని పారిశుధ్యం విషయంలో భక్తులు దేవస్థానానికి సహకరించాలని వారు కోరారు.

**బ్రహ్మోత్సవాలకు ఆర్టీసి బస్సు సౌకర్యం..**

దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానానికి ఆర్టీసి బస్సులు నడుపుతుంది. దేవరకద్ర నుండి చిన్నరాజమూర్‌కు ఈ బస్సు సౌకర్యం ఉంది. అలాగే ప్రవేటు వాహనాలు కూడ నడుస్తాయి. దేవస్థానానికి వచ్చే భక్తులు మహబూబ్‌నగర్ నుండి నారాయణపేట, రాయచూర్,ఆత్మకూర్,మక్తల్ వళ్ళే బస్సులు ఎక్కి దేవరకద్రలో దిగాల్సి వస్తుంది. అలాగే రైలు ద్వారా వచ్చే భక్తులు ఇటు మహబూబ్‌నగర్,ఆటు కర్నూల్ నుండి వచ్చే భక్తులు ప్యాసింజరు రైలు ఎక్కి దేవరకద్ర రైల్వేస్టేషన్‌లో దిగాల్సి ఉంటుంది. ఆ తరువాత దేవరకద్ర నుండి కోయిల్‌సాగర్‌కు వెళ్తుండగా మార్గమద్యలో 10 కిలోమీటర్లు దాటిన తరువాత అడవి అజిలాపూర్ స్టేజి వద్ద చిన్నరాజమూర్ దేవస్థానానికి వెళ్ళడానికి ఎడమ వైపు మలుపు తీరుగాల్సి ఉంటుంది. అక్కడ రోడ్డు పక్కనే ఆంజనేయస్వామి విగ్రహం కూడ ఉంటుంది. అక్కడి నుండి దాదాపు 3 కిలోమీటర్లు చొప్పున వెళ్తే చిన్నరాజమూర్ దేవస్థానం వస్తుంది.

**కోరికలు తీర్చేదైవం:**
**దేవస్థానం చైర్మెన్,సునిల్‌కుమార్‌చారి**

చిన్నరాజమూర్ దేవస్థానం భక్తుల కోరినకోరికలు తేర్చే దైవంగా బాసిల్లుతుంది. అందుకే ప్రతి రోజు స్వామి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలివస్తుంటారు. ప్రతి ఏటా సాంప్రదాయరీతిలో స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాము. దీనికి అ ందరు బాగా సహకరిస్తారు. ఈ ఏడాది కూడ స్వామి వారి ఉత్సవాలకు అందరు దేవస్తానానికి సహకరించాలి.

**అన్ని ఏర్పాట్లు పూర్తి:**
**దేవస్థానం మేనేజర్ ప్రసాద్**

చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్తానం వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకొంటున్నాం. భక్తులు దేవస్తానానికి తమ వంతు సహకారం అందించాలి. పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. కోనేరు వద్ద భక్తులు అప్రమత్తంగా వ్యవహరించాలి. లోపలికి దిగకూడదు.

## ఆటో,జీపు డ్రైవర్లకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గం చూపించాలి..

**-ఆటోయూనియన్ గౌరవ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్**

**-దేవరకద్రలో ఆటోల బంద్ విజయవంతం**

**దేవరకద్ర,డిసెంబరు 20 ప్రభాతవార్త:** అటో,జీపు డ్రైవర్లకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని దేవరకద్ర మండలం శ్రీ వీరగురు ఆటోయూనియన్ గౌరవ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ కోరారు.అప్పుడే ఆర్టీసి బస్సులలో మహిళకు ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు.దేవరకద్రలో బుధవారం దేవరకద్ర,చిన్నచింతకుంట,ధన్వాడ,కౌకుంట్ల మండలాల ఆటో యూనియన్‌ల అధ్వర్యంలో ఒక రోజు ఆటోబంద్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంలో బాగంగా మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణానికి అనుమతించడం వల్ల ఆటోడ్రైవర్లు గిరాకి రావడం లేదంటూ ఆటో డ్రైవర్లు,ఓనర్లు దేవరకద్రలో ఒక రోజు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు కుర్వ రాము అధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ ప్రసంగించారు.ప్రభుత్వానికి మహిళల మీద అభిమానం ఉంటే 18 ఏళ్ళు నిండిన మహిళలకు నెలకు మహాలక్ష్మీ కింద రూ.2500 ఇవ్వాల్సింది పోయి ఇతరులకు ఇబ్బంది కల్గేవిదంగా చేయడంతో పాటు ఉచితం అనే పేరుతో అటోలు, జీపు డైవర్ల బతుకులతో చెలగాట మాడటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.కావున వెంటనే ముఖ్యమంత్రి స్పందించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ పథకాన్ని ప్రవేశ పెట్టేడప్పుడు ఆటోలు,జీపుల డ్రైవర్ల యూనియన్లతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించాకే వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసిన తరువాతనే ఈ నిర్ణయం తీసుకొని ఉంటే బాగుండేదన్నారు.అటో యూనియన్ అధ్యక్షుడు కుర్వరాము మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్న అనాలోచిత ఈ నిర్ణయం వల్ల ఆటో, జీపులవారి బతుకులు బజారున పడ్డాయన్నారు.కావున ముఖ్యమంత్రి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని వారిని ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా స్థానిక కొత్తబస్టాండు వద్ద ఆటో,జీపు డ్రైవర్లు నిరసన ర్యాలి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆటో,జీపు డ్రైవర్లు,ఓనర్లు పాల్గొన్నారు.




దేవరకద్రలో ఆటోడ్రైవర్ల నిరసన ర్యాలి



దేవరకద్రలో ఆగిన ఆటోలు

## కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవు..

**అమరచింత,డిసెంబర్ 20,ప్రభాత వార్త :** కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పని చేస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి జిల్లా డీసీసీ జిల్లా కార్యదర్శి,అయూబ్ ఖాన్ కాంగ్రెస్ నాయకులను,కార్యకర్తలను హెచ్చరించారు.బుధవారం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గత 10 ఏండ్లు గా టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆయా గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ నాయకులను,కార్యకర్తలను టిఆర్ఎస్ నాయకులు మనోవేదనకు గురిచేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి విజయానికి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పాటు అందించారని అలాంటి నాయకులను గుర్తించకుండా కాంగ్రెస్ నాయకులను ఇబ్బందులు పెట్టిన టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ,నాయకులకు తెలియకుండా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే,వాకిటి శ్రీహరి దగ్గరకు తీసుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం కాదని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామ కాంగ్రెస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ విధానాలకు చట్ట విరుద్ధంగా పని చేస్తే ఎంతటి నాయకుడినైనా కాంగ్రెస్ పార్టీ విధానాలకు చట్ట విరుద్ధంగా పనిచేస్తే ఎంతటి నాయకుడినైనా కాంగ్రెస్ పార్టీ ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమరచింత మండల అధ్యక్షులు,కేజీ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,అరుణ్ కుమార్,మాజీ సర్పంచ్,పురం వెంకటేశ్వర రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు,ఏకే వెంకటేశ్వర్ శ్రీధర్ రెడ్డి,దుబాయ్ మైను,రాకేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న వనపర్తి జిల్లా డిసిసి జిల్లా కార్యదర్శి,అయూబ్ ఖాన్

## ఉప సర్పంచ్ కు పరామర్శ మాజీ మంత్రి

**వనపర్తి టౌన్,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని కొండాపూర్ యశోద ఆసుపత్రిలో భుజం శస్త్రచికిత్స చేయిం చుకుని కోలుకుంటున్న వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలం కన్మనూరు ఉప సర్పంచ్ రాజవర్దన్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



## రూ.3159 ధర పలికిన ఆర్‌ఎన్ఆర్ ధాన్యం..

**-రూ.9429 ధర పలికిన కింటాల్ కందులు**

**దేవరకద్ర,డిసెంబరు 20 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు బుధవారం రైతులు 38 కింటాళ్ళ ఆర్‌ఎన్ఆర్ ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.3159 ధర పలికింది.అతి తక్కువగా రూ.2905 ధర పలికింది.అలాగే 17 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ హంస ధాన్యం అత్యధికంగా రూ.2070 ధర పలికింది.అలాగే అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది.11 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అతి ఎక్కువగా కింటాల్‌కు రూ.9429 ధర పలికింది.అలాగే అతితక్కువగా రూ.9219 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## మల్లాపురం రేషన్ డీలర్ సస్పెన్షన్..

**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 20 ప్రభాతవార్త:** కేటీదొడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని ఆరోపణలు రావడంతో కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు కేటిదొడ్డి మండలంలోని మల్లాపురం రేషన్ డీలర్ ను సస్పెన్షన్ చేసినట్లు మంగళవారం ఆర్ఐ ఒక ప్రకటనలో తెలిపారు. మల్లాపురం గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి కలెక్టర్‌కు నివేదిక సమర్పించడంతో సస్పెండ్ విధించినట్లు తెలియజేశారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ..

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 20 ప్రభాతవార్త :** బాదేపల్లి పట్టణం రాజీవ్‌నగర్ కాలనీలో బుధవారం ఉమెన్ డెవల ప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో దాతలు మౌనిక శ్రీకాంతాచారి సహాయంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలు, బలపాలు, ప్లేట్స్, పెన్సిళ్లు నోటు పుస్తకాలు, రబ్బర్లు అందజేశారు. విద్యార్థులు చదువుకోవడం భవిష్యత్తు ఉంటుం దని ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం వలన ఎంతో ఆనం దంగా ఉంటుందని ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం ఉమాదేవి, చంద్రశేఖర్, మౌనిక, సమంత, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## అమరుల ఆశయ సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలి..

**కామ్రేడ్ జి శ్రీను 25వ వర్ధంతి సభలో సిపిఎం నాయకులు పిలుపు**

**అమరచింత,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి అమరుల ఆశయ సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని అమరచింత మండల సిపిఎం పార్టీ కార్యదర్శి,జిఎస్,గోపి సిపిఎం జిల్లా నాయకులు బి వెంకటేష్,రమేష్,అజయ్ అన్నారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ జి శ్రీను 25వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బీడీ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి బీడీ కార్మికుల హక్కుల సాధించిన ఘనత కామ్రేడ్ జి శ్రీనివాస్ అని వారన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం వల్ల లక్షలాది ఉద్యోగులు,కార్మికులు నష్టపోయి విధిలో పడ్డారని వారన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బుచ్చన్న,శ్యాంసుందన్,రాఘవేంద్ర,నరసింహ,రవి,విష్ణు,శ్రీను,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో కామ్రేడ్ జి శ్రీనివాస్ నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

# సీఎం ప్రత్యేక నజర్...

## -వంగూరు మండలానికి మహార్ధశ



ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ తయారీ స్థలానికి వేసిన బీటీ రోడ్డు



ఫుడ్ ప్రాసెసింట్ యూనిట్ తయారు చేస్తే స్థలం

**అచ్చంపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి నియామకం కావడంతో తన సొంత మండలం అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు మండల రూపు రేఖలు మారనున్నాయి. వంగూరు మండలం 2 జాతీయ రహదారులకు దగ్గరగా ఉండటం, హైదరాబాద్‌కు 90 కిలో మీటర్ల దూరం. ఈ ప్రాంత వాసి ముఖ్యమంత్రి కావడంతో శరవేగంగా మండల అభివృద్ధి చెందే అవకాశం ఉంది. వంగూరు మండలం సర్వారెడ్డిపల్లి తాండ సమీపంలో సుమారు 485 ఎకరాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ నిర్మాణం చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ పరిశ్రమ ప్రారంభమవుతే ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి లభించడంతో పాటు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర పలికి ఈ ప్రాంతం మరింత అభివృద్ధికి దోహద పడుతోంది. రోడ్ల నిర్మాణం కోసం ఆర్‌అండ్‌బీ పరిశోధనలు మండల రోడ్లను విస్తీర్ణం చేసేందుకు సిద్ధమవుతున్నారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి వంగూరు గేటు నుంచి మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డును నిర్మించి డివైడర్, హైమాక్స్ లైట్లు, ఏర్పాటు చేయడంతో మండల కేంద్రానికి కొత్తదనం వచ్చే వీలుంది. సర్వారెడ్డిపల్లి గేటు నుంచి తుమ్మలపల్లి, కొండారెడ్డిపల్లి మీదుగా తిమ్మరాశిపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అధికారులచే ఇప్పటికే సర్వేలు నిర్వహించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తైతే జాతీయ రహదారిపై వెళ్లి ప్రమాదాలకు గురవుతున్న ప్రజలకు కల్వకుర్తికి దూరం తగ్గడంతోపాటు ప్రమాదాలు తగ్గే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కొండారెడ్డిపల్లి గేటు నుంచి హాజీపూర్ గేటు వరకు 4 లైన్ల రోడ్డును నిర్మించి మధ్యలో డివైడర్‌తో పాటు హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. మండలానికి అన్ని వైపులా జాతీయ రహదారులు ఏర్పడి అనేక చిన్న తరహా పరిశ్రమలు నిర్మించడంతో ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి లభించే అవకాశం రానుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని 50 పడకల ఆసుపత్రికి పెంచి నిత్యం వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు అయితే ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలకు ఇబ్బందులు తగ్గుతాయని, దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యాన్ని చేయించుకొని పడుతున్న ఇబ్బందులకు స్వస్తి పలుకవచ్చునని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాలకు రహదారులను ఏర్పాటు చేసినప్పటికి గ్రామాల నుంచి మండల కేంద్రానికి రావడానికి రవాణా సౌకర్యం అంతంత మాత్రంగా ఉండటంతో ప్రజలు ప్రైవేటు వాహనాలపై ఆధారపడి మండల కేంద్రానికి రావడానికి నరక యాతన చూస్తున్నారు. మండల కేంద్రానికి గ్రామాల మీదుగా బస్సు సౌకర్యాన్ని కల్పిస్తే బాగుంటుంది. వంగూరు పరిసర గ్రామాల రైతులు కూరగాయాల సాగు చేపట్టి రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి కల్వకుర్తికి విక్రయించడానికి వెళ్తున్న సందర్భంలో తరుచుగా ప్రమాదాలకు గురై నానా ఇబ్బందులు పడుతున్నారు. అదే బస్సు సౌకర్యం ఉంటే అనేక మంది రైతులు కూరగాయాల సాగును పెంచి కల్వకుర్తి,అచ్చంపేట,దేవరకొండ, హైదరాబాద్ మార్కెట్లకు కూరగాయాలు, పండ్లు తరలించేవారని అభిప్రాయపడుతున్నారు. రైతులు వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచి రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఎంతో అవకాశం ఉంటుంది. వంగూరు మండల రైతులు కొందరికి డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయి నేటికి కూడా నష్ట పరిహారం అందకపోవడంతో ఇటు భూమిని కోల్పోయి వ్యవసాయానికి దూరంగా ఉండి కూలీలుగా మారి పూటగడవడమే ఇబ్బందికరంగా మారింది. దీంతో కొంత మంది రైతులు వలసలు వెళ్లి జీవనం గడిపే స్థితికి వెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. డీఎల్ఐ, కేఎల్ఐ ముంపు బాధితుల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం ఇప్పిస్తే ఈ ప్రాంత ప్రజలు, రైతులు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. వంగూరు మండలం విద్యాపరంగా వెనుకబడిందనే చెప్పుకోవచ్చు. వంగూరు మండల కేంద్రంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించి బీసీ బాలికల, బాలుర గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి, సోషల్ వెల్ఫేర్ పాఠశాలకు భవనం లేకపోవడంతో కల్వకుర్తి సీబీఎం కళాశాలలో అద్దె భవనంలో నడుస్తుందని, నూతన భవనం నిర్మిస్తే మండల కేంద్రానికి పాఠశాల వస్తే విద్య అభివృద్ధి చెందుతుందని, ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తే విద్యపరంగా వెనుకబాటుతనానికి గురైన గ్రామీణ పేదింటి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎంతో వీలుంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి సొంత మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పర్చేందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మండలంలోని విద్యావేత్తలు, రాజకీయ నాయకుల నుంచి రాజకీయాలకతీతంగా సలహాలు, సూచనలు తీసుకొని మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి సీఎం ఆమోదించే విధంగా మండలాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామీగా, ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని ఈ ప్రాంత ప్రజలు మేధావులు, యువకులు ఆశిస్తున్నారు. సీఎం సహాయ సహకారాలతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో అభివృద్ధి జరుగుతుందని, సీఎం స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో పౌర సన్మానం కార్యక్రమం జరిగే అవకాశం ఉండటం వల్ల అంతకు ముందే అన్ని శాఖల అధికారుల సహకారంతో ఒక నివేధికను సిద్ధం చేసి ముఖ్యమంత్రితో ఆమోద ముద్ర వేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థుల గోస పట్టించుకోండి

**- పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయండి**
**- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్**



సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి హార్ధిక శుభాకాంక్షలు తెలుపుతున్న గొడుగు మహేష్‌యాదవ్

**అచ్చంపేట, డిసెంబర్20 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను మంజూరు చేసి విద్యార్థులకు బాసటగా నిలువాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్ కలిసి వివరించారు. బుధవారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చాంబర్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి 2వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎనుముల రేవంత్‌రెడ్డి విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయడంతో పాటు వైద్యాన్ని అందుబాటులో తీసుకొచ్చి పేద ప్రజలకు అండగా నిలువాలని ఆయన కోరారు. విద్యార్థులకు పెండింగ్ ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేసి గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని ఆయన కోరారు.రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరడంతో సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

## ఓయూ డాక్టరేట్ పట్టా పొందిన రైతుబిడ్డ శ్రీనయ్య



డాక్టరేట్ సాధించిన రైతు బిడ్డ శ్రీనయ్య

**వంగూరు, డిసెంబర్20 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రానికి బాద మోని శ్రీనయ్య ఓయూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందు కున్నారు. ప్రొఫెసర్ బీబీ నర్సింహ్మ పర్యవేక్షణలో ఈ గవర్నమెంట్ కోసం క్లౌడ్ కంప్యూటింగ్ అడాప్షన్ మోడల్ విభాగంలో పరిశోధన గ్రంధాన్ని సమర్పించారు. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన శ్రీనయ్య చిన్న నాటి నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని తన తల్లిదండ్రులైన బాదమోని నారాయణ, యశోదలు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ 7వ తరగతి వరకు వంగూరుమండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. ఆ తరుణంలో తన చదువుకు ఆటంకం ఏర్పడిన నిర్లక్ష్యం చేయకుండా తన సోదరుడు బాలరాజు ప్రోత్సహంతో రెసిడెన్షియల్‌లో ప్రవేశ పరీక్ష రాసి ఉత్తీర్ణులై నాగర్జునసాగర్‌లో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో చేరారు. అక్కడి నుంచే తన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఓయూ నుంచి బీఈడీ, ఎంసీఎ, ఎంటెక్‌లను పూర్తి చేసి మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఓయూ వేధికగా నిర్వ హించిన తెలంగాణ ఉద్యమంలో అనాటి పాలకుల అణిచివేతలో రబ్బరు బుల్లెట్లను, బాష్పవాయువులను,పోలీసుల కాల్పులను లెక్క చేయకుండా తెలంగాణ సిద్ధించేవరకు అలుపెరుగని పోరాటం చేశారు. తన అంతిమ పీహెచ్‌డీ లక్ష్యాన్నిపూర్తి చేసి డాక్టరేట్ పట్టాను సాధించారు. ప్రొపెసర్ ఎం.వెంకటదాస్,ఓయూ అధ్యాపకులు,పరిశోధక విద్యార్థులు, ఆత్మీయ మిత్రులు కుటుంబ సభ్యులు అందించారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌కు వినతి



**వెల్దండ, డిసెంబర్20 ప్రభాతవార్త:** మండలంలోని కుప్పగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల గొల్లొనిపల్లి, పల్గుతాండకు బస్సు సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ పార్టీ నాయకులు మట్ట పరమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మట్ట పరమేష్‌గౌడ్ మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కుప్పగండ్లకు వచ్చే బస్సు ఆమనగల్లు వరకు వచ్చి తిరిగి మళ్లీ కల్వకుర్తి వరకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌ను కోరినట్లు తెలిపారు. త్వరలోనే రూట్‌ను పరిశీలించి బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. వినతి పత్రం అందించిన వారిలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**చిన్నచింతకుంట,డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఉమ్మడి మండలంలోని అప్పంపల్లిలో కటిక రమీజా మృతి చెందడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశానుసారం బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుదర్శన్,రాఘవరెడ్డి, సీతన్న, మాధవరెడ్డి, మోహన్‌కుమార్, హాజీ, ఫొటో వెంకటన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్‌ను పునరుద్ధరించాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు20 ప్రభాతవార్త:** తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్ (టిఎంఎస్‌ఆర్‌యు) (ఎఫ్‌ఎంఆర్‌ఎఐ) ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మున్సిపల్ టౌన్‌హాల్ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణ పురవీధుల గుండా అశోక్ చౌరస్తా, వన్‌టౌన్ చౌరస్తా, రామ్‌మందిర్ చౌరస్తా, పాన్ చౌరస్తా, గడియారం చౌరస్తా పాత బస్టాండ్, తెలంగాణ చౌరస్తా, ఎర్ర సత్యం చౌరస్తా, డీఈఓ ఆఫీస్, రాజేంద్రనగర్, బాయమ్మతోట, మెట్టుగడ్డ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, న్యూటౌన్ మీదుగా టిటిడి కళ్యాణ మండపం దగ్గర సమ్మె శిబిరంలో ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తిలు హాజరై ప్రసంగిస్తూ మెడికల్ రిప్రజంటేటివ్స్ సమస్య పరిష్కారంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని 1976 సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్‌ను రద్దు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తిరిగి ఆక్ట్‌ను పునరుద్ధరించాలని కోరారు. మందుల ధరలు తగ్గించాలని, మందులపై జీఎస్టీని ఎత్తివేయాలని మెడికల్ రిప్పులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాటివిటి, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని, వేధింపులు పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. సమ్మె శిబిరానికి మద్దతుగా ఐఎన్‌టియసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తిరుమలరెడ్డి, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మైనుద్దిన్, శ్రావణ్‌కుమార్, మహబూబ్‌నగర్ హోల్‌సేల్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్‌రావు, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ రిటైల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డా. రామ్మోహన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న టిఎంఎస్‌ఆర్‌యు రాష్ట్ర కమిటి సభ్యులు బి.మల్లికార్జున్, జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు ఇమ్రాన్, శోభన్ యాదవ్, కోశాధికారి డి. రమేష్, మారుతి, అమరేందర్‌రెడ్డి, శివ, భాను, నవీన్, సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, పట్టణ సిఐటియు కన్వీనర్ రాజ్‌కుమార్ తదితరులు సమ్మె శిబిరాలను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశంలో మెడికల్ రిప్రజంటేటివ్‌లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని మందుల ధరలు తగ్గించాలని, జీఎస్టీ ఎత్తివేయాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప, ఐక్య పోరాటాలు వర్ధిల్లాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్సీ కూచుకుల్ల



బాధిత కుటుంబానికి ఎల్ఓసి లెటర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్సీ

**బిజినేపల్లి,డిసెంబరు 20 ప్రభాతవార్త :** అనారోగ్యం పాలైన పేదింటి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆసరాగా నిలిచి ఎమ్మెల్యే కూచుకుల్ల దామోదర్‌రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. సాయినిపల్లి గ్రామానికి చెందిన మాదంశెట్టి యాదగిరి కుమారుడు గౌరీశంకర్ స్థానికంగా తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. గతనెల రోజుల క్రితం ఆ విద్యార్థికి ఆరోగ్యం బాలేకపోతే ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు కుటుంబీకులు తెలిపారు. పరీక్షించిన వైద్యులు తన తలలో బ్లడ్ క్లాట్ అయిందని దాదాపు 3 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులకు వైద్యులు చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అవంతి శంకర్ గతవారం రోజుల క్రితం ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ మానవత్వంతో హైదరాబాద్‌లో నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం కోసం రెండు లక్షల 50వేల రూపాయల ఎల్‌ఓసి లెటర్‌ను కుటుంబ సభ్యులకు అందించారు.అనారోగ్యం పాలైన కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డికి సర్పంచ్ అవంతి శంకర్, విద్యార్థి తండ్రి యాదగిరి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రైతు సంబరాలను ప్రారంభించిన జెడ్పి చైర్ పర్సన్

**గద్వాల,డిసెంబర్20 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం సోంపురం గ్రామంలో మర్రెమ్మ అవ్వ దేవర సందర్భంగా గ్రామస్థుల ఆధ్వర్యంలో రైతు సంబరాలు బండలాగుడు పోటీలు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిచైర్ పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రైతు సంబరాలు నిర్వహించుకోవడం మంచి సంప్రదాయమని సరితమ్మ అన్నారు. రైతు శ్రేయస్కారం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, కాంగ్రెస్ హయాంలో గద్వాల ప్రాంతం సస్యశ్యామలంగా తీర్చి దిద్దాడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేస్తుందని రైతులను ఉద్దేశించి సరితమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, నందిన్నె ఎంపిటిసి గీత, మహేశ్, నరసింహులు, ఆటో నరసింహ,జయప్ప, దేవదాసు,ఆంజనేయులు,నందిన్నె వెంకటేశ్, యార్సన్‌దొడ్డి గోవిందు, గుంత శ్రీను, నరసింహ, సురేష్, నాగరాజు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**అమరచింత,డిసెంబర్ 20,ప్రభాతవార్త:** పేదరికి నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో జ్యోతి మరోసియా కోరారు.బుధవారం అమరచింత మండల పరిధిలోని నాగర్‌కడుమూర్ గ్రామంలో వికాసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం పేదలకు వైద్యం అందించిన లక్ష్యంతో ఆయుష్మాన్ భారత్ అమలు చేశారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు జన్‌ధన్,సురక్ష,కిసాన్ సమ్మర్ యోజన, అటల్ పెన్షన్ వీటితోపాటు వ్యవసాయ రంగానికి సంబంధించిన నూతన వ్యవసాయ విధానాన్ని వారు రైతులకు తెలియజేశారు.గ్రామ సర్పంచ్, రాజేశ్వరి,యూనియన్ బ్యాంక్‌మేనేజర్,శివకుమార్, ఎంపీఓ,నరసింహులు, ఏపిఎం,శ్రీనివాసులుహెల్త్ సూపర్వైజర్‌సురేందర్‌గౌడ్, ఏఈఓ,హరిత ఆరోగ్యశ్రీ కార్యకర్త, భరత్, ఆశాకార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.




## విద్యార్థుల సామర్థ్యాలు పెంచడానికి ప్రత్యేక దృష్టి సారించాలి



పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న గెజిటెడ్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి

**ఉప్పునుంతల,డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా పాఠశాలల విద్యార్థుల సామర్థ్యాలు పెరగడానికి దోహదం చేస్తున్న అంశాలను నిర్లక్ష్యం చేయకుండా వారి ప్రగతికి చేయాల్సిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు అందించారు. బుధవారం ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్ టీమ్‌తో సందర్శించి పాఠశాలలో ఉండాల్సిన రికార్డులు, సంబంధిత రిజిస్టర్‌లను పరిశీలించారు.మండలంలోని తిరుమలాపూర్, కంసాన్‌పల్లి, గట్టుకాడిపల్లి, కొత్తరాంనగర్, ప్రాథమిక పాఠశాలల, ప్రాథమిక బాలికల పాఠశాలఉప్పునుంతల యుపిఎస్ మర్రిపల్లి, తాడూరు పాఠశాలలను ఎఫ్ఎల్ఎన్ టీమ్‌తో కలిసి సందర్శించడం జరిగిందని, ఆయా పాఠశాలలో హెచ్ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఆయనతో పాటు ఎఫ్ఎల్ఎన్ టీం సభ్యులు విజయ్‌కుమార్, కట్ట నరసింహారెడ్డి, అమీర్‌పాషా, భాస్కర్ ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, డిసెంబర్20 ప్రభాతవార్త:** మండలంలోని రాచూర్ గ్రామానికి చెందిన చెట్ల యాదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్ మృతు రాలి కుటుంబాన్ని పరామర్శించికుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహ యం అందించి అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో గంగా ధరి రమేష్, కృష్ణయ్య, చంద్రయ్య, ఎల్లయ్య, రామకృష్ణ, రాజు, లక్ష్మయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాద ఘటనపై కేసు నమోదు

**వెల్దండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై గల ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన దూదుకేల జహంగీర్ మృతి చెందారు. మృతి చెందిన సంఘటనపై మృతుడి తండ్రి దూదుకేల నిరంజన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ కుమారస్వామి తెలిపారు. ఎఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పెద్దాపూర్ నుంచి వెల్దండకు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో జహంగీర్ మృతి చెందాడు.

## జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్ష విజయవంతం



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.లత అధ్యక్షతన జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి, తెలంగాణ గణిత ఫోరం అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని జిల్లాలోని అన్ని మండలాల నుంచి విచ్చేసిన 126 మంది విద్యార్థుల్లో జిల్లా స్థాయిలో విజేతలకు తెలుగు, ఇంగ్లీష్‌లలో విడివిడిగాప్రథమ బహుమతి రూ.1500లు,ద్వితీయ బహుమతి రూ.1000, తృతీయ బహుమతి రూ.500లు సర్టిఫికెట్లతో అభినందించారు. కార్యక్రమంలో మిడిదొడ్డి వారి సేవా సంస్థ అధ్యక్షులు శివశంకర్, రాధకృష్ణ, పాండురంగం, పరీక్షల విభాగం అధికారి రాజశేఖర్‌రావు, సైన్స్ అధికారి ఏ.కృష్ణారెడ్డి, ఏఎంఓ షర్ఫుద్దీన్, జీసీడీఓ సూర్య చైతన్య, స్టాటస్టికల్ అధికారి మురళిధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, గణిత ఫోరం ప్రధాన కార్యదర్శి డి.శ్రీకాంత్, ఆర్థిక కార్యదర్శి శోభన్‌బాబు, గౌరవ అధ్యక్షులు ఏ.ఫణికుమార్, టాలెంట్ టెస్ట్ కన్వీనర్ గంగాపురం శ్రీనివాస్, బి.రవికుమార్, డి.సత్యనారాయణరెడ్డి, సాయిశంకర్, కొత్త శ్రీధర్‌రావు, పి.శంకర్, వనజ, సంధ్య, ప్రకాష్, శ్రీనివాసులు, వెంకటేష్, జిల్లా నుంచి 80 మంది పాల్గొన్నారు.

## పీఠాధిపతుల ఆధ్వర్యంలో నూతన ద్వారం, అన్నదాన షెడ్డు ప్రారంభం





**మల్దకల్ డిసెంబర్20, ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నూతనంగా టేకు కట్టేతో అమ్మవారి స్వామి వారి రూపంతో తయారు చేయించిన ద్వారాలను, అన్నదాన షెడ్డును తంబిహళ్లి పీఠాధిపతి విద్యాసింధు మాధవ తీర్థుల ఆధ్వర్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. అంతకుముందు స్వామీజీని ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారీ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే తో కలిసి మహాద్వారంలో కొత్తగా ఏర్పాటు చేసిన ద్వారాలను పూజలు నిర్వహించి ప్రారంభించారు. అలాగే అన్నదాన షెడ్డును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామీజీ, ఎమ్మెల్యేను,భక్తులను ఆశీర్వదించారు. మాజీ ఎంపీపీ సత్యరెడ్డి వారి తల్లిదండ్రులు వెంకటమ్మ, చిన్న వెంకటరెడ్డి, జ్ఞపకార్థం అన్నదాన షెడ్డును నిర్మించారు. ఈ కార్యకమ్రంలో ఎంపీపీ సత్యరెడ్డి, జెడ్పిటిసిప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తిమ్మారెడ్డి, చంద్రశేఖర్‌రావు, నాగరాజు శర్మ, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా కలకలం ప్రజలు జాగ్రత్తగా ఉండండి

● మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ



**వీపనగండ్ల,డిసెంబర్ 20,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల వైద్య అధి కారి డాక్టర్ వంశీకృష్ణ కరోనా వ్యాప్తి గురించి మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో మళ్ళీ కరోనా వైరస్ వ్యాప్తి చెందుతున్నందువలన వీపనగండ్ల మరియు చిన్నంబావి మండల గ్రామ ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వేడిగా వండుకున్న ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని,చేతులను శుభ్రంగా కడుక్కోవాలని మరియు ప్రతి ఒక్కరు మాస్క్ ధరించాలని ఈ సందర్భంగా వారు అన్నారు.వృద్ధులు మరియు చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని తెలియజేశారు. ఆసుపత్రి సిబ్బంది కరోనా వ్యాధి వ్యాప్తి పట్ల అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.

## జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన వీపనగండ్ల గ్రామ కుర్రాడు




రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలో బంగారు పతకం సాధించిన శశింద్ర (ఎరుపు డ్రెస్‌లో ఉన్న వ్యక్తి)

**వీపనగండ్ల,డిసెంబర్20,ప్రభాతవార్త:** హైదరాబాదులోని జియాగూడలో మంగళవారం జరిగిన రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది.అండర్ 19 రాష్ట్రస్థాయి పోటీలో వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన మధుగని రాముడు పెద్ద లక్షమ్మ దంపతుల కుమారుడు మధుగని శశింద్ర ప్రథమ స్థానంలో గెలుపొంది బంగారు పతకం సాధించారు.అదేవిధంగా ఈ నెల 24వ తారీఖున న్యూఢిల్లీలో జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. శశింద్ర ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలోని తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలలో బి.పి.సి ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. రెజ్లింగ్ పోటీలో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపిక అయినందుకు వీపనగండ్ల గ్రామ ప్రజలు శశింద్రకు అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా కళాశాల ప్రధానోపాధ్యాయులు,అధ్యాపకులు మరియు కళాశాల సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ జాతీయ స్థాయిలో జరిగేరెజ్లింగ్ పోటీలో బంగారు పతకం సాధించాలని ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి

**కొత్తకోట,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** కొత్తకోట మండలం మిరాస్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత స్థానిక మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వీరితో పాటుమండల నాయకులురావుల జితేంద్రనాథ్‌రెడ్డి ఉన్నారు.



## విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్,డిసెంబర్ 20,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా లోని ఐడిఓసి కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాలు పవర్ ఆధ్వర్యంలో బే టి భాచావో బేటీ పడవో మీటింగ్ జరిగింది. లింగ నిర్ధారణ పరీక్షలు నేరం..అబ్బాయిలకు దీటుగా అమ్మాయిలు అన్ని రంగాల లో ఉన్నారు.విద్య ఉపాధి లో ముందు ఉన్నారు అని,అమ్మాయిలు అంటే వివక్ష తగాధన్నారు.అబోర్షన్ నులకు పాల్పదే వారికి,ప్రోచాయించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. (స్కానింగ్ సెంటర్‌ను, అక్రమంగా,అభార్షన్స్ నిర్వహిస్తున్న ఆసుపత్రుల పై నిఘా పెంచలన్నారు.గ్రామాల్లో కళాజాతారా బృందలాను ఉపయోగించు కొని అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు.మహిళా సమాఖ్య సభ్యుల మీటింగ్ జరిగి నప్పుడు పిసీపీఎన్‌డీటీ యాక్ట్.ఈ నెల ఆఖరికి అంత 6 స్కా నింగ్ సెంటర్స్ వైద్య ఆరోగ్య శాఖ వారు తనకీ చేసి రిపోర్ట్ ఇవాలాన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాంగవార్,జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్.జయచంద్ర మోహన్,డీవైడిఎంహెూ.శ్రీనివాసులు, ఐ.ఎం.ఏ. ప్రెసిడెంట్ డాక్టర్.భాస్కర్ ప్రభాతు,సురేష్ కుమార్,రామిరెడ్డి. దవు,ఎన్‌జీఓ లీడర్ చిన్నమ్మ ధామస్,పీఓ ఎంసిచు డాక్టర్ మంజుల,డీవై మాష్ మీడియా అధికారి చంద్రయ్య,ఏచు ఇ.మధు,డిడిఎం వెంకటకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత



**ఉండవెల్లి,డిసెంబరు 20 ప్రభాతవార్త :** మానవపాడు మండలానికి చెందిన యువకుడు ఫోన్ ఎక్కడో పడిపోవ డంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివ రాలు నమోదు చేసి ఫోన్‌ను గుర్తించి బుధవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాము మాటా ్లడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగుట్టు కున్నా, దొంగతనానికి గురైన ఆ ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు. దీని ద్వారాఫోన్‌ను పొందే అవకాశం ఉంటుందని ఈ అవకా శాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించా లన్నారు. అంతేకాని అలాంటి వస్తువు లను తమ దగ్గర ఉంచడం వల్ల నేరం అని ఎస్సై రామ్ తెలిపారు.

## బేస్ క్యాంపు వాచర్లకు రూ. 10 లక్షల జీవిత బీమా



**లింగాల,డిసెంబరు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అటవిశాఖ కార్యాలయంలో బుధవారం ఎఫ్‌డిఓ తిరుమల్‌రావు, ఎఫ్ఆర్ఓ బేస్ క్యాంపు వాచర్లకు జీవిత భీమా రూ. 10 లక్షలు ధృవీకరణ పత్రాల బాండ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవి ప్రాంతంలో బేస్ క్యాంపు వాచర్లకు విధులు నిర్వహిస్తూ అంకిత భావంతో పని చేస్తున్నట్లు తెలిపారు. అటవి పరిరక్షణకు నిరంతరం వాచర్లు కృషి చేస్తున్నట్లు తెలి పారు. విధుల్లో ఉన్నప్పుడు ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుం బానికి ఆసరాగా ఉంటుందన్నారు.

## క్రైస్తవ సోదరులకు దుస్తుల పంపిణీ



క్రైస్తవ సోదరులకు పంపిణీ చేయడానికి తరలిస్తున్న దుస్తులు

**చిన్నచింతకుంట,డిసెంబరు 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండగ సందర్భంగా క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుక కింద దుస్తులు కలెక్టర్ కార్యాలయం నుండి బుధవారం రావడం జరిగిందని మండల తహ సిల్దార్ కృష్ణయ్య తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని క్రిస్టియన్లకు 245 దుస్తులు రావడం జరిగిందని వీటిని ఈనెల 23న పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

పర్సన్ సరితమ్మ దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మేను ప్రకారం విద్యార్థులకు నాణ్యత గత భోజనం అందించాలని వంట సిబ్బందికి హెచ్చరించారు. పెండింగులో ఉన్న పాఠశాల అదనపు బిల్డింగ్ పనులను పరిశీలించి చర వాణి ద్వార మండల విద్యాశాఖ అధికారి సురేష్ తో మాట్లాడి అసంపూర్తి పనుల నిర్లక్ష్యానికి కారణం అడిగి తెలుసుకుని, వెంటనే కాంట్రాక్టర్‌తో మాట్లాడి అసంపూర్తి పనులను త్వరగా పూర్తి చేసి అదనపు గదులను వాడు కలోకి తీసుకుని రావాలని సరితమ్మ సూచించారు. పనులను త్వరగా పూర్తిచేసి అదనపు గదులను వాడుకలోకి తీసుకుని రావాలని సరితమ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు సూదన్ బాబు, నందిన్నె ఎంపిటిసి గీత, రామన్ గౌడ్ , కెటిదొడ్డి విద్యా కమిటీ చైర్మన్ సురేష్, కె.విష్ణుచిత్తుడు, వార్డు సభ్యులు గుంతబాయి శ్రీను, పిల్లిశ్రీనివాసులు, శేషాద్రి,తిరుపతి, గువ్వల దిన్నె, సిద్దన్ గౌడ్, జంగిలప్ప, రామకృష్ణ, రాములు, చిన్న నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ఎన్నికల ఖర్చుల అబ్జర్వర్ ఆధ్వర్యంలో

# 29 నుంచి ఎన్నికల ఖర్చుల పరిశీలన

- అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల కమిషనర్‌కు పూర్తి స్థాయి ఖర్చుల వివరాలు సమర్పించాలి
- ఫలితాలు వెల్లడైన నాటి నుంచి 30 రోజుల్లో అకౌంట్ డిటెల్స్ సమర్పించాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన 43 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు నిర్ణీత తేదీలోగా పూర్తి స్థాయి తమ బ్యాంక్ ఖాతా వివరాలు, ఎన్నికల వ్యయం వివరాలను జనవరి 2వ తేదీ వరకు అందించాలని, లేదంటో రాబోవు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులవుతారిన జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. బుధవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమా వేశ మందిరంలో మూడు నియోజకవర్గాలకు చెందిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలు నిలిచిన అభ్యర్థులు అభ్యర్థుల ప్రతి నిధులతో ఎన్నికల్లో ఖర్చు చేసిన లెక్కల ఖాతాల వివరాల సమర్పణపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల వ్యయంపై కఠిన నిబంధనల ప్రకారం బిల్లు లు, ఓచర్లతో సహా లెక్కలు చూపించాలన్నారు. విఫలమైతే మూడేళ్ల కాలానికి అనర్హత వేటు పడుతుందన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల కమిషన్‌కు ఖర్చు వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని, ఎన్నికల ఫలితాలు వెల్లడైన 30 రోజుల్లోగా అభ్యర్థి ఖర్చు వివరాలు పూర్తి స్థాయిలో లెక్కలతో సమర్పించాలని లేకుంటే ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 10ఏ నిబంధన క్రింద కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధిస్తుందన్నారు. ఎన్నికల్లో కొత్తగా పోటీ చేసిన అభ్యర్థులు ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలు బ్యాంక్ ఖాతాలు సమర్పించడానికి సందేహాలు ఏమైనా ఉంటే రేపటి నుంచి ఈ నెల 28 వరకు ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఎన్నికల సహాయ వ్యయ అధికారులు అందుబాటులో ఉంటారని, వారికి చూయించి లెక్కలను సరిచూసుకోవాలని సూచించారు. ఈ నెల 29 నుంచి జనవరి 2వ తేదీ వరకు 4 రోజుల పాటు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కేంద్ర ఎన్నికల ఖర్చుల అబ్జర్వర్ భేరారామ్ చౌదరి బ్యాంక్ ఖాతాల పరిశీలన చేస్తారని, ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా పూర్తి స్థాయి లెక్క పక్కగా ఉండాలన్నారు.చేసిన ప్రతి పైసకు సరైన ఆధారం చూపాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే.సీతారామారావు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, జిల్లా ఆడిట్ అధికారులు శ్రీనివాస్‌బాబు, శ్యాం బాబు, ఏఈలు రాజశేఖర్‌రావు, శ్రీరాములు, రవికుమార్, మన్సూర్ ఖాన్, జహంగీర్, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# చెరువులో చేపలు పట్టేందుకు ఘర్షణ

- ఇరువర్గాలు ఒకేసారి చెరువులోకి దిగడంతో ఉద్రిక్తత
- ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు
- కేసు నమోదు చేయాలని ఒకరిపై ఒకరు ఫిర్యాదు

**కొల్లాపూర్,డిసెంబరు 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం యన్మన్‌బెట్ల గ్రామంలోని నల్ల చెరువులో చేపలు పట్టేందుకు ఉద్రిక్తత చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రెండు వర్గాల మధ్య మత్స్యకారులు, దళితులు చెరువు తమది అంటే తమది అంటూ ఘర్షణ కు దిగారు. నల్ల చెరువులో చేపలు పట్టేందుకు ఒకేసారి మత్స్యకారులు దళితులు చెరువులోకి రావడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. చెరువుపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయంటూ ఇరువర్గాలు వాదనకు దిగారు.దీంతో విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మండల పోలీసులు ఇరువర్గాలను అక్కడ నుండి చెదరగొట్టారు. అనంతరం మత్స్యకార నాయకుడు పుట్టశివ వర్గీయులు నల్లచెరువులో గతకొన్ని సంవత్సరాలుగా తమ జీవనాధారమైన చేపల వృత్తిని నమ్ముకుని చేపలు పట్టుకుని జీవిస్తున్నామని తెలిపారు. మా తాత ముత్తాతల నుండి ఈ చెరువులో చేపలు పట్టే వాళ్లమని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకా రం నల్లచెరువుపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని వారు తెలిపారు. గ్రామానికి చెందిన బాలయ్య, దళిత వర్గాలు చెరువు శిఖంలో తమ పట్టా భూములు ఉన్నాయని గతంలో ఈ చెరువు విషయంపై గొడవలు కూడా జరిగాయనిఈ చెరువులో చేపలు పట్టడం తమకే హక్కు అని వారన్నారు. ఇరువర్గాల కులస్తులు ఒకరిపై ఒకరు కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు.



చేపల వేటకోసం ఘర్షణ పడుతున్న ఉభయవర్గాలు, చెదరగొడుతున్న పోలీస్ సిబ్బంది

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- గ్రామ పంచాయతీ సెక్రెటరీ శారద

**మక్తల్ రూరల్,డిసెంబరు20 ప్రభాతవార్త:** మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాల దాసరిదొడ్డి విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం సరఫ రా చేస్తున్న స్పోర్ట్స్ కిట్టును గ్రామ పంచాయతీ సెక్రెటరీ శారద పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. విద్యార్థులు, యువతకు క్రీడలపై ఆసక్తి ఉన్న ప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో సరైన సౌకర్యాలు లేక క్రీడలకు దూరమ య్యారు. ప్రోత్సాహమిస్తే గ్రామీణ క్రీడాకారులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించగలరని భావించిన ప్రభుత్వ స్పోర్ట్స్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా దాసరిదొడ్డి పాఠశాల ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ గ్రామీణ యువత, క్రీడాకారుల కోసం ప్రభు త్వం స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి అన్నారు. క్రికెట్, వాలీబాల్ తదితర క్రీడల్లో యువకులు చాలామంది సత్తా చాటుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం అందజేసే స్పోర్ట్స్ కిట్లు క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కార్య క్రమంలోపాఠశాల ఉపాధ్యాయులువిదురుకుమార్,రవిందర్‌రెడ్డి, మారుతి, రామ్‌కిరణ్, వరుణ్‌కుమార్, ఉపాధ్యాయురాలు మహేశ్వరి పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

- రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు20 ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితా తయారీతో పాటు ఎన్నికల పకడ్బందీ నిర్వ హణకు సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబం ధించి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అశోక కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లా డుతూ మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఎన్నికల ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. దీనికోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అలాంటి మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖా స్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అశోక్‌కుమార్, ఆర్డీఓ రామచంద్ర, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, పాల్గొన్న జిల్లా కలెక్టర్

# న్యాయం చేయాలని గ్రామస్తుల రాస్తారోకో



మృతి చెందిన కోరమోని కురుమయ్య, ధర్నా నిర్వహిస్తున్న మృతుని బంధువులు

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 20 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంపులిమామిడి గ్రామానికి చెందిన కోరముని కురుమయ్య స్నేహితునితో కలిసి మాగనూరు మండల కేంద్రంలో బయటి మారెమ్మ మహోత్సవానికి వెళ్తున్న సమయంలో రెడ్డి దాబా దగ్గర ఆగి ఉన్నలారీని బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో కురుమ య్య అక్కడికక్కడే చనిపోయారు. బ్యాగరి సురేంద్ర అన్న వ్యక్తి తీవ్రంగా గాయపడడంతో ఆవ్యక్తిని హుటాహుటిన అంబులెన్స్ సాయంతో మహబూ బ్‌నగర్‌కు తరలించి నట్లు తెలిపారు. మృతి చెందిన కురుమయ్య కుటుంబానికి న్యాయం జరిగే విధంగా సహకరించాలని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో గ్రామానికి చెందిన పులిమామిడి సర్పంచ్ చిన్న సూరయ్యగౌడ్, పెద్ద సూరయ్యగౌడ్, రామ్‌రెడ్డితో పాటు గ్రామ ప్రజలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు.

# ఇంటి పనులను 100 శాతం వసూలు చేయాలి

- ఎంపిడిఓ కృష్ణయ్య

**బిజినేపల్లి,డిసెంబరు20 ప్రభాతవార్త :** గ్రామాల్లో ఇంటి పనులను 100 శాతం వసూలు చేయాలని ఎంపిడిఓ కృష్ణయ్య సూచిం చారు. ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం పంచాయతీ సెక్రెట రీలు ఈజిఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కకు నీరు సక్రమంగా అదేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.నర్సరీలో మొక్కలను ఎండకుండా జాగ్రత్త వహిం చాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన సామాజిక తనిఖీల్లో అడిషనల్ డిఆర్‌డిఓ రాజేశ్వరి ఆదేశాల మేరకు పనుల్లో పెనాల్టీ, రికవరీలకు సంబంధించి సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచా యతీ సెక్రెటరీలు వివరణ ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం దేశంలో కరోనా తిరిగి విస్తరిస్తున్న క్రమంలో గ్రామాల్లో జాగ్రత్తలు వహించాలని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఓ రాములు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లి కార్జున్, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు, ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ కృష్ణయ్య

## పంచాయతీ రిజర్వేషన్లపై సందిగ్ధం

**ఉండవెల్లి,డిసెంబరు 20 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రిజ ర్వేషన్లు కల్పించి ఈ మేరకు చట్టం తీసుకొచ్చింది. ప్రస్తుత అధికార పార్టీ గత ప్రభుత్వ విధానాన్ని కొనసాగిస్తుందా? రిజర్వేషన్ల ప్రక్రియను ఐదేళ్లకు పరిమితం చేస్తారా అనే విషయమై ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుత సర్పంచ్‌లు రిజర్వేషన్లు కొనసాగితే మరోసారి పోటీలో దిగేం దుకు క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నారు. రిజర్వేషన్లు మారిస్తే మాత్రం పెరిగిన జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బిసి జనరల్ స్థానా లకు మరోసారి రిజర్వేషన్లు ప్రకటించాల్సి ఉంటుంది. రిజర్వేషన్ మారితే బరిలో నిలిచే వారి సంఖ్య పెద్దగానే ఉంది.

**బిల్లులలో అసంతృప్తి సర్పంచ్‌లు:** ఐదేళ్ల కాలంలో సర్పంచ్‌లు అభివృద్ధి కార్యక్రమాల కోసం సొంత డబ్బులను ఎక్కువగా వినియోగించారు. వీటికి సంబంధించిన బిల్లులు సరైన సమయంలో మంజూరు కాకపో వడంతో ఆవేదన చెందారు. జిల్లాలో సైతం పార్టీలకతీతగా తమబిల్లును మంజూరు చేయాలని ధర్నాలు చేశారు.కొందరు ఎన్నికల్లో పోటీ చేయా లా వద్దా అనే డైలమాలో పడ్డట్లు తెలుస్తుంది.

**గ్రామాల్లో ఎక్కువ శాతం బీఆర్ఎస్:** గ్రామాలలో ఎక్కువ శాతం బిఆర్ ఎస్ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ఎక్కువ ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సైతం మండలంలో ఎక్కువ శాతం బిఆర్ఎస్ ఓటు బ్యాంకు సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బతిన్న బిఆర్ఎస్, బిజెపి పంచాయతీల్లో గెలిచి తమ పట్టు నిలుపుకోవాలని చూస్తుంది. రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో గ్రామాల్లో సైతం మెరుగైన స్థానాలను గెలిపించుకోవాలని కాంగ్రెస్ ఆశిస్తుంది.

## ఉప్పునుంతల తహసీల్దార్‌గా తబితారాణి

**ఉప్పునుంతల,డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఉప్పునుంతల తహసిల్దార్‌గా తబితారాణి బదిలీపై వస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న తహసిల్దార్ పాండు అచ్చపేటకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో పదర తహసిల్దార్‌గా పని చేస్తున్న తబితారాణి బదిలీపై వస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించారు. సాధారణ ఎన్నికల సమయంలో ఉప్పునుంతల తహసిల్దార్‌గా పని చేసిన శైలేంద్రకుమార్ అచ్చంపేటకు బదిలీ చేయగా, అచ్చంపేటలో పనిచేసినతహసిల్దార్ పాండునుఉప్పునుంతలకు బదిలీ చేశారు.సాధారణ ఎన్నికలు ముగిసి నెలరోజులు కాకముందే బదిలీల ప్రక్రి యకొనసాగడంతో, ప్రస్తుతం ఉప్పునుంతలలో పనిచేస్తున్న తహసిల్దార్ పాండునుఅచ్చంపేటకు బదిలీ చేయగా, పదరలో పని చేస్తున్న తబితారాణి ఉప్పునుంతలతహసిల్దార్‌గాబదిలీపైవస్తున్నట్లుఅధికారవర్గాలు వెల్లడించారు.

## మద్యంషాపు తొలగించకపోతే ఆందోళన చేపడతాం..

**ఉప్పునుంతల,డిసెంబరు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ఎంఎన్‌జి వైన్ షాపును వెంటనే తొలగించాలని, తొలగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని భార త ప్రజాతంత్ర యువజన సమైక్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు హెచ్చరించారు. బుధవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సమీపంలో మద్యంషాపు ఉండడం ద్వా రా పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ఆటంకం కలుగుతుందని, మద్యం ప్రియులు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించి వారిపట్ల భయాందోళనకు గురిచేసే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. దీంతో విద్యార్థులు పాఠశా లకు వెళ్లాలన్నా జంకుతున్నారని విద్యార్థులకు చదువు పట్ల ఆటంకం కలిగే ప్రమాదం ఉందని ఆయన సూచించారు. పాఠశాలకు వెళ్లినప్పుడు, పాఠ శాల నుంచి ఇంటికి వచ్చినప్పుడు మద్యం దుకాణం ముందు గుండా వెళు తున్నడంతో మద్యం ప్రియుల బెడద అధికమవుతుందని, సత్వరమే జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకుని జిల్లా ఎక్సైజ్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ ప్రాంతం నుంచి తొలగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

## 67వ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 20 ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లాలో జరుగుతున్న 67వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీ లకు రాష్ట్ర పరిశీలకులుగా సూరారం (కోయిల్‌కొండ) మండల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బి.నాగరాజు వ్యవహరిస్తున్నట్లు రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి రమేష్‌బాబు తెలిపారు. ఈసందర్భంగా నాగరాజును జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి రమేష్‌బాబు, సహాయ కార్యదర్శి వేణు గోపాల్,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘంఅధ్యక్ష,కార్యదర్శులు దూమర్ల నిరంజన్, జగన్మోహన్,రాజవర్ధన్‌రెడ్డి, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సాదిక్‌అలీ,రాఘవేందర్,ఉదయ్, పాఠశాలప్రధానోపాధ్యాయులు మల్లికా ర్జున్, అధ్యాపక బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

**కొత్తకోట,డిసెంబర్ 20,ప్రభాతవార్త:** ఎస్సి,ఎస్టీ, బీసీ గురుకుల పాఠ శాలలో 5 తరగతి ప్రవేశాలకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కొత్తకోట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి తెలి పారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 18 నుండి జనవరి 6వ తేదీ వరకు ఆన్లైన్ లో 100 రూపాయలు రుసుము చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని 2023 నుండి 2024 వ సంవత్సరంలో నాలుగవ తరగతి చదువుతన్న విద్యార్థులు అర్హులని తెలిపారు.4వ తరగతి చదువుతున్న బోనఫైడ్,ఆధార్ కార్డ్,పాస్ ఫోటో తోమీసేవ కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.విద్యార్థులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత : కేసు నమోదు

**ఉప్పునుంతల,డిసెంబరు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పు నుంతల మీదుగా అచ్చంపేటకు అనుమతి లేకుండా ఇసుకను తరలి స్తున్న ట్రాక్టర్‌ను బుధవారం ఉదయం మండల కేంద్రంలోని బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న భాను పోలీస్ కానిస్టేబుల్ భాను ప్రకాష్‌రెడ్డి అనుమతి పత్రాలను చూయించాలని ప్రశ్నించగా ఎలాంటి అనుమతులు లేవని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ ఎండి రఫీపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై గురుస్వాములు తెలిపారు.